# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

సోమవారం 27 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 27, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES


## సంజయ్ కుమార్‌ను ఆశీర్వదించండి

డాక్టర్ సంజయ్ కుమార్ మీకు తెలుసు. విద్యావంతుడు, మంచి వైద్యుడు. ప్రజా సేవలో ఉన్న వ్యక్తి. జగిత్యాల జిల్లా అయితదని అనుకున్నమా..? ఇవాళ జిల్లా అయింది. మెడికల్ కాలేజీ వచ్చింది. ₹75 కోట్లతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకున్నం. రేపు జగిత్యాల ఇంచుమించు కరీంనగర్ అంత అయితది. అంత కళ ఉన్నది. పెరుగుదల ఉన్నది. మీకు అనుకూలంగా ఉన్న అభివృద్ధి కాముకుడు సంజయ్ ఎమ్మెల్యే అయితే మంచిగుంటది. కాంగ్రెస్ పాలనలో వరదకాలువకు కనీసం నాలుగు తూములు పెట్టుకున్నమా..? ఇవాళ పెట్టుకున్నం. చెరువులు నింపుకొన్నం. రోళ్లవాగు ప్రాజెక్టు చేసుకున్నం. బీర్‌పూర్ మండలంలో 10వేల ఎకరాలు పారుతంది. కొంత ధర్మపురిల కూడా పారుతంది. డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టుకున్నం. ఎవరూ ఊహించని విధంగా జగిత్యాలను అభివృద్ధి చేసుకున్నం. ప్రజా సంక్షేమంపై నిబద్ధత, ప్రజాసేవపై అంకితభావం ఉన్న డాక్టర్ సంజయ్‌కుమార్‌ను గెలిపించాలి. ఆయనను దీవిస్తే సంజయ్ కోరినవన్నీ చేస్త.

**- జగిత్యాలలో సీఎం కేసీఆర్**








జగిత్యాలలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

# ఎవరికి కావాలి నీ ఇందిరమ్మ రాజ్యం ?

### మళ్లీ చీకటి రోజులు తెచ్చేందుకేనా..?

- మళ్లీ చీకటి రోజులు తెచ్చేందుకేనా..?
- నాడు అట్లనే చేసి గోసపెట్టిన్రు
- జగిత్యాల, సిరిసిల్ల, వేములవాడను కల్లోలిత ప్రాంతాలుగా చేసిన్రు
- మన బిడ్డలను కాల్చి చంపిన్రు
- ఎవరు బాగు పడ్డరని మళ్లీ తెస్తరు?
- మనలను ముంచింది కాంగ్రెసోళ్లే
- ఆంధ్రోళ్ల కంటే వాళ్ల తోనే ఎక్కువ నష్టపోయినం
- సీమాంధ్ర తొత్తుగా నాపై పోటీ చేసింది జీవన్‌రెడ్డి
- తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకున్నది ఇక్కడి ప్రజలే
- జగిత్యాలను అభివృద్ధి చేసింది కేసీఆరే
- మెడికల్ కాలేజీ, దవాఖాన అన్నీ బీఆర్ఎస్ ప్రభుత్వ చలువే
- యాభై ఏండ్ల కాంగ్రెస్.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనను చూడండి
- గులాబీ అభ్యర్థులను ఆశీర్వదించండి
- జగిత్యాల, వేములవాడ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



.. 2లో

'కాంగ్రెసోళ్లు మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తెస్తమంటున్నరు. ఏం ఉద్ధరించిన్రని తెస్తున్నరు? ఇందిరమ్మ రాజ్యం తెస్తే ఏమచ్చింది? జగిత్యాల, సిరిసిల్ల, వేములవాడను కల్లోలిత ప్రాంతాలుగా డిక్లేర్ చేసిన్రు కదా.. ఎంతో మందిని పిట్టలెక్క కాల్చి చంపిన్రు కదా.. ఎంత ఘోరం ఉండె. ఎంత భయంకరమైన పరిస్థితులు ఉండె. దళితులు, గిరిజనులు, రైతులు బాగుపడ్డరా..? ప్రజలను పట్టించుకున్నరా..? సాగునీరు లేక భూములన్నీ ఏడారులుగా మారినయి. గుక్కెడు తాగునీటి కోసం ఏడ్చినం. ఎంతో మంది బొంబాయి, దుబాయి వలసలు పోవడం తప్ప ఏం ఒనగూరింది? మళ్లీ ఇందిరమ్మ రాజ్యం అంటున్నరు కదా.. మమ్మల్ని బొందపెట్టడానికా.. చీకటి రోజులు తెచ్చేందుకా.. ఎవరికీ కావాలి నీ ఇందిరమ్మ రాజ్యం' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. జగిత్యాల, వేములవాడలో ఆదివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు ఆయన హాజరై, సమైక్య పాలనలో అనుభవించిన కష్టాలు.. స్వరాష్ట్రంలో సాధించిన విజయాలను వివరించారు. తెలంగాణను ముంచింది తెలంగాణ కాంగ్రెసోళ్లేనని, ఆంధ్రోళ్ల కంటే ఎక్కువగా నష్టం చేసింది వాళ్లేనని మండిపడ్డారు. రాయి ఏదో.. రత్నం ఏదో గుర్తించాలని, యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలన, పదేండ్ల బీఆర్ఎస్ పాలనను చూడాలని కోరారు. ఎవరో చెప్పారని, లేదా ఎవరో ఏడ్చారని ఓటు వేస్తే.. ఆ తర్వాత మనం ఏడువాల్సి వస్తుందని, అందుకే ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల, వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థులు డాక్టర్ సంజయ్ కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావు విద్యావంతులు, ప్రజాసేవకులని, ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు.

**-కరీంనగర్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / జగిత్యాల (నమస్తే తెలంగాణ)**

## చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించండి



సిట్టింగ్ ఎమ్మెల్యే రమేశ్ అత్యంత నిజాయితీ పరుడు. ఆయన పట్టుబట్టి అనేక అభివృద్ధి పనులు చేసిండు. కోర్టు కేసుల వల్ల అతన్ని బరిలోకి దింపలేకపోయినం. ఈ పరిస్థితుల నేపథ్యంలో మంచి అభ్యర్థి, విద్యావేత్త, పరిణతి ఉన్న నాయకుడు చల్మెడ లక్ష్మీ నరసింహారావును మీ ముందుకు తీసుకొచ్చినం. ఆయన అంకిత భావంతో పనిచేస్తడు. వేములవాడ ముఖచిత్రాన్ని మార్చి తీరుతామని ఇప్పుడే చల్మెడ చెప్పిండు. మీరంతా బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించండి. అన్ని రకాలుగా నా సహకారం అందిస్త.

**- వేములవాడలో ముఖ్యమంత్రి కేసీఆర్**

## జగిత్యాల జోష్ వేములవాడ దిల్ ఖుష్

మధ్యపేజీలో..

## ఏడ్చేవారిని చూసి ఓటు వేయద్దు

అలా చేస్తే ఆ తర్వాత మనం ఏడ్వాలి

- పనితీరు పాలసీలు చూసే ఓటేయాలి
- చల్మెడ లక్ష్మీనరసింహా రావు మంచి విద్యావంతుడు
- బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించండి
- కలికోట చెరువు నింపే పథకం మంజూరు చేసి పూర్తి చేసే బాధ్యత నాది
- మళ్లీ ప్రభుత్వం రాగానే మల్కపేట రిజర్వాయర్‌ను ప్రారంభించుకుందాం
- రాజన్న మన ఇలవేల్పు.. అద్భుతంగా అభివృద్ధి చేసుకుందాం
- నాకు వేములవాడతో అనుబంధం ఉంది
- బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- వేములవాడలో ప్రజా ఆశీర్వాద సభ

.. 2లో